www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 11 ఆగస్టు 2023
5
కాకినాడ

తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

నేటి ఆధునిక కాలంలో అర్థం పర్థం లేని ఆలోచనలతో తల్లిపాల సంస్కృతి కొద్దిగా కనుమరుగవుతోందని అవి అమృతంతో సమానం అనే విషయాన్ని గమనించాలని ఐసిడిఎస్ సిడిపిఒ లక్ష్మి పేర్కొన్నారు. రమణయ్యపేట ఎవిఎవిఐ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల అందం తగ్గుతుందనో లేదా ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయనే అపోహలతో కొందరు తల్లులు తమ బిడ్డలకు పాలు ఇవ్వడానికి సంకోచిస్తున్నారన్నారు. చిన్నారి పుట్టిన మొదటి అరగంట లోపే తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. చిన్నారికి ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుందన్నారు. తల్లిపాలతో పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదుగుతారన్నారు.

నత్తనడకన జల్ జీవన్ మిషన్

- ఇంటింటికీ కుళాయిలకు నిధుల గండం
- ఎక్కడికక్కడ నిలిచిన పనులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

పలు రోగాలకు మనం తాగే నీరే ప్రధాన కారణమవుతుండడంతో అనేకమంది ప్రజలు తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నారు. కొంతమంది సురక్షిత నీటిని కొనుగోలు చేస్తుండగా మరికొంతమంది కలుషిత నీటిని వినియోగిస్తూ రోగాల పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరికీ ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి సురక్షితమైన తాగునీటిని అందించే విధంగా 2020 అక్టోబర్ లో జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చింది. అయితే నిధుల కొరతతో ఈ కార్యక్రమం పనులు క్షేత్రస్థాయిలో మూడేళ్లుగా నత్తనడకన సాగుతున్నాయి. పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు విడుదల కాకపోవడంతో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయిన పరిస్థితులు నెలకొన్నాయి.

నాగులాపల్లిలో పైపు లైన్ పనులు

అరకొర పనులే పూర్తి

జిల్లాలోని 667 ఆవాసాలకు 2024 నాటికి ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వాలని జల్ జీవన్ మిషన్‌ను అమలు చేస్తున్నారు. మొత్తం 3,89,205 ఇళ్లకు కుళాయి ద్వారా మంచి నీరు సరఫరా చేయడానికి రూ.407.66 కోట్లకు ప్రణాళిక తయారు చేయగా ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. ఇందులో మొత్తం 874 పనులు మంజూరు కాగా మూడేళ్లలో ఇప్పటి వరకు రూ.97.85 కోట్ల విలువైన 385 పనులు మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా 153 పనులు పురోగతిలో ఉన్నాయి. 27 పనులు ప్రారంభమే కాలేదు. ఇందులో మొదటి విడతలో 565 ఆవాసాల్లో కుళాయిలను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వ వాటా 50 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా 50 శాతంతో మొత్తం రూ.245.03 కోట్లకు పరిపాలనా ఆమోదం లభించింది. ఇందులో రూ.5 లక్షల లోపు ఉన్న 18 పనులకు రూ.54 లక్షలు మంజూరు కాగా 13 పనులు ప్రారంభించి పూర్తి చేసారు.రూ.5 లక్షల పైబడిన 410 పనులకు రూ.194.63 కోట్లు మంజూరు కాగా అన్ని పనులకు టెండర్ల ప్రక్రియను మాత్రమే ఇప్పటి వరకు పూర్తి చేయగలిగారు. వీటిలో ఇప్పటి వరకు 250 పనులు మాత్రమే పూర్తయ్యాయి.మరో 121 పనులు పురోగతిలో ఉండగా ఇంకా 39 పనులు మొదలు కావాల్సి ఉంది. ఇప్పటికే ఉన్న తాగునీటి వనరుల పెంపుదల కేటగిరీలో భాగంగా రూ.49.86 కోట్ల విలువైన 137 పనులకు గాను 136 పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి కాగా 106 పనులు మాత్రమే పూర్తయ్యాయి. 30 పనులు పురోగతిలో ఉన్నాయి.

టెండర్ల దశలోనే పనులు

రెండో విడతలో మిగిలిన 102 ఆవాసాల్లో 309 పనులు రూ.162.62 కోట్లు మంజూరు కాగా ఈ పనులు నేటికీ టెండర్ల దశలోనే ఉన్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో 3,13,082 కుళాయి కనెక్షన్లు ఇవ్వగా ఇంకా 75,403 కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. ఈ ఏడాది చివరి నాటికి మిగిలిన 35,838 కనెక్షన్లు పూర్తి చేసేందుకు ఇంకా ఎంత సమయం పడుతుందనేది అధికారులకు కూడా స్పష్టత లేదు. బిల్లుల విడుదలలో జాప్యమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఉదాహరణకు యు.కొత్తపల్లి మండలంలో రూ.6.43 కోట్ల విలువైన 14 పనులకు ఇప్పటివరకు గోరస, మూలపేట, కోనపాపపేట, ఇసుకపల్లి, పొన్నాడ, ఉప్పరగూడెంలో 7 పనులు మాత్రమే పూర్తయ్యాయి. వీటికి రూ.2.39 కోట్లు బిల్లులు విడుదల కావాల్సి ఉంది.చేసిన పనులకు ఇప్పటి వరకూ జిల్లాలో ఎన్ని రూ.కోట్లు నిధులు పెండింగ్‌లో ఉన్నాయనే వివరాలు అధికారులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు.

యు.కొత్తపల్లి ఉప్పాడలో ట్యాంకు మాత్రమే పూర్తికాగా సాగుతన్న పనులు

20లోగా ఓటర్ల ఇంటింటా సర్వే పూర్తి

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 20వ తేదీలోగా ఓటర్ల జాబితా ఇంటింటి తనిఖీ ప్రక్రియ పూర్తిచేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు ఇఆర్‌ఒలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ కోర్టుహాల్ నుంచి కలెక్టర్ కృతికా శుక్లా, డిఆర్ఒ కె.శ్రీధర్ రెడ్డి, ఇఆర్‌ఒలతో కలిసి హాజరయ్యారు. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా బిఎల్ఒలతో చేపట్టిన ఓటర్ల జాబితా ఇంటింటి తనిఖీ ప్రక్రియ పురోగతిని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అడిగి తెలుసుకున్నారు. లక్ష్యాలకు అనుగుణంగా సర్వేను పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా అధికారులతో మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 58.15 శాతం మేర ఫిజికల్ వెరిఫికేషన్ పూర్తయిందని ఈ నెల 20వ తేదీలోగా 100 శాతం ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కాకినాడ ఆర్‌డిఒ ఎస్‌విఎల్.సత్యనారాయణ, పెద్దాపురం ఆర్‌డిఒ జె.సీతారామారావు, కాకినాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు, కాకినాడ సెజ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, కుడా విసి సుబ్బారావు, బిసి కార్పొరేషన్ ఇడి ఎస్‌విఎస్.సుబ్బలక్ష్మి, ఎన్నికల డిటి ఎం.జగన్నాథం హాజరయ్యారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

సమావేశంలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు

107, 108 జిఒలను తక్షణం రద్దు చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ ఫైనాన్స్ స్కీమ్ పేరుతో మెడికల్ సీట్లు అమ్మకానికి తెచ్చిన జిఒ 107, 108లను వెంటనే రద్దు చేయాలని పలువురు డిమాండ్ చేశారు. వివిధ ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉన్న సీట్లను అమ్ముకోవడం అనేది దుర్మార్గమైన చర్య అన్నారు. ధనవంతులు మాత్రమే ఎంబిబిఎస్ చదువుకునే విధంగా తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే పసంహరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పప్పు దుర్గా రమేష్, అయితాబత్తుల రామేశ్వరరావు, చొల్లంగి వేణుగోపాల్, పిట్టా వరప్రసాద్, దూసర్లపూడి రమణరాజు, జగ్గారపు మల్లికార్జున్, చింతపల్లి అజయ్ కుమార్, వనపర్తి బద్రి, సుందరపల్లి వివిఎస్ గోపాలకృష్ణ, మాతా సుబ్రహ్మణ్యం, రంబాల సతీష్, ఐద్వా నాయకురాలు రమణి, సత్య శ్రీనివాస్, మల్లాడి రాజు, గదుల సాయిబాబా, వమ్మి బాలాజీ, కృష్ణమోహన్, మెంటారావు, ఎస్ఎఫ్ఐ సూరిబాబు, సత్తిరాజు, కె.సతీష్, అనసూరి సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి -కరప

యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. 'జనావళి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న వృద్ధుల అనాధ ఆశ్రమంలో అల్పాహారం, ఫ్రూట్స్, బిస్కెట్స్ పంపిణీ చేశ్శారు. ఈ కార్యక్రమంలో ఐ.ప్రసాదరావు, రాజబాబు, వెంకటరమణ, శ్రీనివాసరావు, వేణుగోపాల్ పాల్గొన్నారు. అనంతరం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద యుటిఎఫ్ పతాకాన్ని జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఐ.ప్రసాదరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1974లో ఆవిర్భవించిన యుటిఎఫ్ అనేక పోరాటాల ద్వారా వేతనాలు, అలవెన్సులు పెంచడానికి ఎంతో కృషి చేసిందన్నారు.

జెండాను ఆవిష్కరిస్తున్న ఆవిష్కరిస్తున్న ప్రసాదరావు

పాత పెన్షన్ కోసం రైల్వే ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

రైల్వే ఉద్యోగులకు కార్మికులకు పాత పెన్షన్ విధానం కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ఆధ్వర్యంలో ధర్నా గురువారం నిర్వహించారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, రిటైరైన అయిన ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ అమలు చేయాలని, వారికి ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘ్ సెక్రెటరీ ఎం.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాలో చైర్మన్ టి.ఈశ్వరరావు, వర్కింగ్ చైర్మన్ రామకష్ణ, వైస్ చైర్మన్ గోపాలరెడ్డి, అసిస్టెంట్ సెక్రెటరీలు సత్యనారాయణ, విశ్వప్రసాద్, మెంబర్లు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు తాగునీటి సౌకర్యం

కాకినాడ రూరల్ : గ్రామీణ ప్రాంత ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో వైఎస్ఆర్ ప్రభుత్వం పని చేస్తోందని ఎంఎల్ఎ కురసాల కన్నబాబు పేర్కొన్నారు. మండలంలోని ఇంద్రపాలెంలో రూ.కోటీ 36 లక్షలతో నూతనంగా నిర్మించిన నీళ్ల ట్యాంక్, సంపు, ఇంటింటికి కుళాయి పైపులైన్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం కొవ్వాడలో నా భూమి - నా దేశం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. కాకినాడ 1వ వార్డు, స్టేడియం పక్కన రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ (సేఫ్టీ టూల్స్) షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి నురుకుర్తి రామకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గీశాల శ్రీను పాల్గొన్నారు.

సంతృప్తికరంగా ఫ్యామిలీ డాక్టర్ సేవలు

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందుతున్నాయని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి గురువారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం, సుస్థిర అభివద్ధి లక్ష్యాలు, పల్లెలు, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ అమలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు, స్పందన అర్జీలు తదితరాలపై సిఎస్ జవహర్ రెడ్డి కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కతికా శుక్లా అధికారులతో మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునే విధంగా ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ఇందుకు క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్ తదితరాలతో బాధపడుతున్న వారికి ఆరోగ్య సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం చిన్నారులు, గర్భిణులు రక్తహీనతను అధిగమించేందుకు అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యే విధంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్య అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా మేరీ మట్టి.. మేరీ దేశ్

పలు గ్రామాల్లో మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమాలు గురువారం ఘనంగా నిర్వహించారు. శిలాఫలకాలు ఏర్పాటు చేశారు. మొక్కలు నాటారు.

ప్రజాశక్తి -యంత్రాంగం

సామర్లకోట రూరల్ మండలం పిబి.దేవం, వికె.రాయపురం, బోయినపూడి గ్రామాల్లో సర్పంచులు మోర్త పూర్ణిమ, నీలపాల సత్యనారాయణ, ఉప సర్పంచ్ గొల్లపల్లి సర్వేశ్వరరావు, మలకల సూర్యారావు, పంచాయితీ కార్యదర్శులు వై.శ్రీహరి పాల్గొన్నారు. **జగ్గంపేట రూరల్** జె.కొత్తూరు పంచాయతీలో సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఒ కె.వసంత కుమార్, సెక్రటరీ వైఎ.నరసింహమూర్తి, మడగల పెద్దకాపు, నర్షే కృష్ణార్జున, బర్లంకి శ్రీనివాస్ పాల్గొన్నారు. **రౌతులపూడి** మండలంలోని పారుపాక, ఎన్ఎన్.పట్నం. ఎల్ఆర్.పాలెం, గంగవరం. రాజవరం బలరామపురంలో సర్పంచ్ దాసరి తాతాజీ, సోమరౌతు రవి. సయ్యపురెడ్డి కనకలక్ష్మి రమణ, ఎం.లోవలక్ష్మి పాల్గొన్నారు. **గండేపల్లి** ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీకి చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ పెద్దాపురం మండలం పులిమేరులో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. పిఒ కె.కృతి, సర్పంచ్ తుమ్మల సురేఖ, పంచాయతీ కార్యదర్శి బివి.రమణ, టి.అచ్యుత రామయ్య, టి.బుల్లయ్య, దానయ్య, ఉపాధ్యాయులు కె.జ్ఞానేశ్వరి, కె.అమూల్య పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని చంద్రమాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శ్రీ సూర్య ప్రకాష్ స్వీట్స్ అధినేత గొందేసి రాము అండ్ సన్స్ మైక్ సెట్ ను బహూకరించారు. దీన్ని గొందేసి రాజా ప్రధానోపాధ్యాయిని శ్రీవల్లికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

18 నుంచి భీమేశ్వరాలయంలో వ్రతాలు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

శ్రావణమాసం సందర్భంగా ఈ నెల 18వ తేదీ నుంచి శ్రీచాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో నాలుగు శ్రావణ శుక్రవారాల పాటు సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి డి.నాగమల్లేశ్వరరావు, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మట్టపల్లి రమేష్ బాబు వెల్లడించారు. గురువారం ఆలయం నంది మండపంలో శ్రావణమాసం సందర్భంగా ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మట్టపల్లి రమేష్ బాబు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లా కుమారి, యండమూరి వెంకట సుబ్బారావు, నాతిపాముల సూరిబాబు, ఆలయ అర్చకులు కొంతేటి జోగారావు, వేమూరి సోమేశ్వర శర్మ, సన్నిధి రాజు వెంకన్న, చెరకూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి -గండేపల్లి

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ బి.సూర్య అప్పారావు సూచించారు. మండలంలోని యల్లమిల్లిలో గురువారం నిర్వహించిన వారధి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లోన్ యాప్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తురన్నామని చెపితే వారికి ఒటిపి చెప్పకూడదన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూకతట్టు నాగజ్యోతి, ఉప సర్పంచ్ కోన గంగాధర్ పాల్గొన్నారు.

తహశీల్దార్ పోతురాజుకు అభినందన

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన తాళ్ళరేవు తహశీల్దారు ఎస్.పోతురాజును పలువురు అభినందించారు. ఈ సందర్భంగా తాళ్లరేవు తహశీల్దారు కార్యాలయంలో వైసిపి నాయకులు కాశి లక్ష్మణస్వామి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొటికలపూడి చంద్రశేఖర్, పెయ్యల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళా శక్తి పథకాలను ప్రచారం చేస్తున్న పావని

'చంద్రబాబుతోనే భవిష్యత్ గ్యారంటీ'

ప్రజాశక్తి-కాకినాడ

టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటించిన మహిళా శక్తితో భవిష్యత్తు గ్యారెంటీ పథకాలపై మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్ గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మహాశక్తి పేరిట అనేక పథకాలను చంద్రబాబు ప్రవేశపెట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడి త్రిమూర్తులు, ఇతంశెట్టి చిరంజీవి, చిత్తజల్లు సత్యవాణి, మంగ పాల్గొన్నారు.

పంచాయతీల్లో పలువురి నామినేషన్ల దాఖలు

పంచాయతీల్లో ఉప ఎన్నికలకు గురువారం పలుచోట్ల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

ప్రజాశక్తి -యంత్రాంగం

తాళ్లరేవు మండలం జార్జిపేట పంచాయతీ ఉప ఎన్నికల్లో వైసిపి సర్పంచ్ అభ్యర్థిగా రెడ్డి భాగ్యలక్ష్మి అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డి నాగేశ్వరరావు సతీమణి అయిన భాగ్యలక్ష్మి పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పంచాయతీ కార్యాలయానికి ర్యాలీగా తరలివచ్చారు. రిటర్నింగ్ అధికారి విద్యాసాగర్ కుమార్‌కు ఒక సెట్ నామినేషన్ అందజేశారు. స్థానిక సర్పంచ్ పేర్ని ఆదినారాయణమూర్తి, కాదా గోవింద్ కుమార్, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా గుత్తుల సత్యవేణి నామినేషన్ దాఖలు చేశారు. ఆమె వెంట నీలపల్లి సర్పంచ్ చిట్టూరి నాగమణి, టిడిపి నాయకులు గుత్తుల సూర్యనారాయణ, ధూళిపూడి బాబీ, పెదపాటి కామేశ్వరరావు, కడలి శ్రీనివాస్, పెంకే ఏడుకొండలు ఉన్నారు. తాళ్లరేవు పంచాయతీలో 11వ వార్డుకి ఒకే ఒక నామినేషన్ దాఖలు అయింది. నీలపల్లి పంచాయతీలో రెండో వార్డుకు నామినేషన్లు దాఖలు అయ్యాయి. **గండేపల్లి** మండలం పి.నాయకంపల్లి పంచాయతీలో వార్డ్ మెంబర్‌కు గంధం కమల నామినేషన్ ఒకటే వచ్చిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. **రౌతులపూడి** మండలం మల్లవరంలో ఒక వార్డ్‌కు, జల్దాం పంచాయతీకి సంబంధించి ఒక వార్డుకు, ఎం.కొత్తూరు పంచాయతీకి సంబంధించి ఒక వార్డుకు నామినేషన్లు దాఖలు చేశారు.


తాళ్లరేవులో నామినేషన్ వేస్తున్న వైసిపి అభ్యర్థి

చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు ఆల్బెండజోల్

ప్రజాశక్తి-కాకినాడ

చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు, రక్తహీనత సమస్యలు లేకుండా చూసేందుకు అల్బెండజోల్ మాత్ర ఉపయోగపడుతుందని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అన్నారు. గురువారం కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని శ్రీనగర్ మున్సిపల్ హైస్కూల్లో కలెక్టర్ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు అందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి, ఆగస్టులో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని మిషన్ మోడ్‌లో జిల్లాలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. నులిపురుగులు ఉంటే తిన్న ఆహారం సరిగా జీర్ణం కాదని, పోషకాల శోషణ సరిగా జరగదని, ఎదుగుదలకు సమస్యలు ఎదురవు తాయని వివరించారు. అందువల్ల నులి పురుగులను నిర్మూలించేందుకు మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. డిఎం హెచ్ఒ డాక్టర్ ఆర్.రమేష్, డాక్టర్ కె.సత్యనారాయణ, ఎంహెచ్ఒ డాక్టర్ కె.పథ్వీచరణ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ట్రస్ట్ సభ్యులు

చలమలశెట్టి ట్రస్ట్ వితరణ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ రూరల్ వలసపాకల విఎస్ లక్ష్మి కాలేజీ రోడ్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు, టేబుల్స్, ర్యాక్‌లు సునీల్ ఛారిటీ ద్వారా అందించారు. గురువారం ట్రస్టు గౌరవాధ్యక్షుడు ముత్యాల సతీష్ అంగన్వాడీ సిబ్బదికి అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నందిపాటి అజయ్, కె.రాజేష్, వీరు, సాయికిరణ్, విజయ్ పాల్గొన్నారు.

పేరెంట్స్, టీచర్స్ సమన్వయం అవసరం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

పేరెంట్స్ మరియు టీచర్ల సమన్వయంతో విద్యార్థుల అభివద్ధి సాధ్యమని స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రామకష్ణ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు ద్వారా కృషి చేస్తోందన్నారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ చండలాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి పేరెంట్ తమ పిల్లల చదువుపై శ్రద్ధ పెడితే, మంచి క్రమశిక్షణతో ప్రగతి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ పప్పు మాధవీదేవి, సభ్యులు డి.రామాంజనేయులు, టీచర్లు ఎఎల్‌వి.కుమారి వ్యాయమ ఉపాద్యాయులు తాళ్లూరి వైకుంఠం వి.రాజు, జి.గోవిందు, కె.అరుణ, కెవివి.సత్యనారాయణ, కె.శ్రీనివాస్, డివిఆర్ఎస్.వల్లి, ఎ.శ్రీవల్లి పాల్గొన్నారు.

పలు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 15 ,18 వార్డుల పరిధిలోని పలు వీధుల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నీలంశెట్టి అమ్మాజీ, విడదాసరి రాజా, పప్పల దుర్గ, కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ, డిఇ ఆదినారాయణరావు, ఎఇ కృష్ణ జీవప్రసాద్, వైసిపి నాయకులు బొడ్డు ప్రకాష్, పండు, గుర్రాల యాకోబు పాల్గొన్నారు.

ఖరీఫ్ పంటలకు తాండవ నీరు విడుదల

ప్రజాశక్తి-కోటనందూరు

తాండవ రిజర్వాయర్ ప్రాజెక్టు నుండి ఖరీఫ్ వరి పంటలకు సాగునీటి విడుదల చేయడంపై అనకాపల్లి, కాకినాడ జిల్లాల చెందిన మెట్ట ప్రాంత రైతంగం హర్షం వ్యక్తం చేశారు. గురువారం నర్సీపట్నం ఎంఎల్ఎ పిట్ల ఉమాశంకర్, కోటనందూరు ఎంపిపి ఎల్.శ్రీనివాస్, ఇతర మండలాల అధ్యక్షులు తాండవ రిజర్వాయర్ నుండి నీటి జలాలను విడుదల చేశారు. ఆయికట్టు కింద ఉన్న కోటనందూరు, పాయకరావుపేట, నర్సీపట్నం, కోటఉరట్ల, రౌతులపూడి మండలాలకు చెందిన పొలాలకు సాగునీటిని అందించవలసి ఉంది. తాండవ నీటి నిల్వ సామర్థ్యం 380 అడుగులు కాగా ప్రస్తుతం నీరు 370.08 అడుగులు ఉంది. సుర్ల రాజు, సర్పంచులు నల్లమిల్లి గోవిందు, సుర్ల రాంబాబు, జోగిరాజు, తాండవ అధికారులు నాగబాబు, శ్యామ్ కుమార్, ఎంపిడిఒ ఎస్-ఎస్.శర్మ పాల్గొన్నారు.

ఎఎఫ్‌సి స్కూల్లో కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ శ్రీనగర్‌లోని ఎఎఫ్‌సి స్కూల్‌ను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా గురువారం తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థుల ఇబ్బందులను, ప్రిన్సిపల్‌పై వచ్చిన ఆరోపణలపై డివైఇఒపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజులుగా పాఠశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో బోధన అందకుండా ఉండడంపై ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రిన్సిపల్‌పై చర్యలు తీసువాలని, డిఇఒతో మాట్లాడాలని కలెక్టర్ సూచించారు.

నేరాలు ఘోరాలు

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-కడియం

మండలంలోని వీరవరంలో 1000 కేజీల పిడిఎస్ బియ్యంను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కమ్ ఓనర్ నల్ల అర్జున్ వీరవరం చుట్టుపక్కల గ్రామాల కార్డుదారుల నుంచి రూ.18లకు కొనుగోలు చేసి తిరిగి అదే బియ్యాన్ని రూ.23కు ఋటుబట్టి కార్మికులకు విక్రయిస్తున్నారు. రూ.1,40,000 విలువైన బియ్యం, ఒక ఆటో, ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషిన్‌లను సీజ్ చేసి 6-ఎ కింద కేసు నమోదు చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస రెడ్డి, కానిస్టేబుల్స్ వీరబాబు, లోవకుమార్ మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు చిన్నారులు

ప్రజాశక్తి-గోకవరం

అచ్యుతాపురంలో అదృశ్యమైన ఇద్దరు పిల్లలను పోలీసులు తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. అదృశ్యమైన కొన్ని గంటల్లోనే చిన్నారులను పోలీసులు గుర్తించారు. మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో మైలపల్లి నాగేంద్ర కుమార్తెలు మైలపల్లి భవిత, సుస్మిత గురువారం ఉదయం గ్రామంలోని ఎంపిపి స్కూల్‌కు వెళ్లారు. పిల్లలు పాఠశాలకు రాలేదని టీచర్ నాగేంద్రకు ఫోన్ చేశారు. ఆయన వెంటనే గ్రామంలో వెతికారు. ఎంతకీ ఆచూకీ తెలియకపోవడంతో గోకవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ శివనాగబాబు గాలింపు చేపట్టారు. చిన్నారులు ఇద్దరూ వారి బాబాయ్ కొత్తగా నిర్మించుకుంటున్న ఇంటిలోని వంటగదిలో కబోర్డ్ కింద 3 గంటలు పాటు దాక్కుని ఉన్నారని. పిల్లలు క్షేమంగా ఉండటంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఆలమూరు

వివాహిత అదృశ్యంపై భర్త ఫిర్యాదు మేరకు గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని మడికి కి చెందిన కొరుకొండ అప్పలనరసమ్మ ఈనెల ఐదు నుండి అదృశ్యమైనట్లు ఆమె భర్త నూకరాజు ఫిర్యాదు చేశారు. నరసమ్మ ఆచూకీ తెలిసిన వారు సిఐ రావులపాలెం (9440796527), ఎస్ఐ (9440904849) నెంబర్లకు సమాచారం తెలపాలన్నారు.

ప్రేమ జంట పరిస్థితి విషమం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ బీచ్ రోడ్లో విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ప్రేమ జంట ముప్పన అరుణ్, శ్రీదేవి పరిస్థితి విషమంగా ఉన్నట్లు కాకినాడ ప్రభుత్వాసుపత్రి వైద్యులు తెలిపారు. వీరిద్దరూ ప్రత్తిపాడు మండలం పోతులూరి గ్రామానికి చెందిన వారని తిమ్మాపురం పోలీసులు గుర్తించారు. అత్యవసర చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శ్రీదేవికి వివాహమైందని, కొంత కాలంగా వీరు సహజీవనం చేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాకినాడ అవుట్ పోస్ట్ పోలీసులు, తిమ్మాపురం పోలీసులు విచారణ చేపడుతున్నారు.

విద్యుదాఘాతంతో వ్యవసాయ కూలీ మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

జి.వేమవరం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ పుణ్యమంతుల గోవిందరాజు (65) గురువారం విద్యుదాఘాతంతో మరణించినట్లు కోరంగి ఎస్ఐ పి.శ్రీనివాస్ కుమార్ తెలిపారు. తన ఇంటి సమీపంలో ఉన్న బాత్రూంకి వెళుతుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు.

ఇద్దరి మధ్య ఘర్షణపై కేసు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రామవరంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరగడంతో గురువారం రాత్రి జగ్గంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. గ్రామానికి చెందిన ముత్యాలమ్మ తల్లి జాతరకు వస్తుండగా మండపాక వెంకటేశ్వరరావు, మండపాక ప్రభాకర్ మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఒకరినొకరు కర్ర, రాళ్లతో కొట్టుకోనగా గాయాలయ్యాయి. వారిని జగ్గంపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. వీరి ఫిర్యాదుల మేరకు జగ్గంపేట హెడ్ కానిస్టేబుల్ పి.రామకృష్ణ ఇద్దరిపైనా కేసు నమోదు చేశారు.

రైలు కిందపడి వైద్య విద్యార్థిని మృతి

ప్రజాశక్తి-కాకినాడ క్రైం

విజయవాడకు చెందిన వైద్య విద్యార్థినిసిద్ధ బత్తుల సత్య తనుషా కాకినాడలో శేషాద్రి ట్రైన్ కింద పడి మృతి చెందింది. గుంటూరు ఎన్నార్ మెడికల్ కళాశాల ఆటిరి సంవత్సరం చదువుతున్న తనుషా కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలలో వైద్య సదస్సుకు హాజరు అయ్యేందుకు విజయవాడ నుండి కాకినాడ శేషాద్రిలో బయలుదేరింది. కాకినాడ చేరుకున్న ఆమె రైలు దిగుతున్న సమయంలో పొరపాటున కాలు ప్లాట్ ఫామ్‌కు రైలు మధ్య పడిపోయింది. ఆ సమయంలో ట్రైన్ కొద్దిగా ముందుకు జరగడంతో ఊపిరాడక అనూష మృతి చెందింది. కేసును కాకినాడ జిఆర్పిఎఫ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దాడి ఘటనపై కేసు నమోదు

ప్రజాశక్తి-పెదపూడి

గండ్రేడులో బైకులపై ఇష్టానుసారంగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ పి.వాసు తెలిపారు. గత నెల 27వ తేదీ రాత్రి అభిషేక్, వీరబాబు బైకులపై ఇష్టానుసారంగా తిరుగుతూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేశారు. ఇదేమిటని ప్రశ్నించినందుకు కుక్కల నాగేశ్వరరావు, రెడ్డి కిషోర్‌లపై దాడి చేసి గాయపరిచారు. బాధితుల ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-జగ్గంపేట

రామవరం గ్రామానికి చెందిన ఒక యువతి అదృశ్యమైనట్లు జగ్గంపేట పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేసినట్టు ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు. రామవరం గ్రామానికి చెందిన కండిపల్లి రమణ కుమార్తె స్వీటీ బుధవారం ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

సెజ్‌జెడ్ సవరణ ఆక్వాకు దోహదం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కోస్టల్ రెగ్యులేటరీ జోన్ (సిఆర్‌జెడ్) నిబంధనలను సవరించడం వల్ల ఆక్వా రంగానికి మేలు కలుగుతుందని ఆలిండియా ష్రింప్ హేచరీస్ అసోసియేషన్ కాకినాడ చాప్టర్ అధ్యక్షుడు సత్తి వీరిరెడ్డి అన్నారు. గురువారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో మాట్లాడారు. 2005 సిఆర్‌జెడ్ నిబంధన ప్రకారం 250 మీటర్ల దూరంలో ఆక్వా పరిశ్రమ ఉండకూడదనే ఆ నిబంధనలో ఉండేదని దాన్ని ఇప్పుడు తీసివేసారని, ఈ జోన్‌లో రొయ్యల సీడ్‌తోపాటు చేపలు, పీతలు వంటి మత్స్య ఉత్పత్తులకు కూడా చెరువుల తవ్వకాని సాగు చేసుకోవచ్చనే నిబంధనను తీసుకొచ్చారన్నారు. ఈ విధంగా సుమారు మత్స్య ఉత్పత్తులకు మేలు చేసే 27 నిబంధనలను సవరించి మేలు చేకూర్చారు. ఈ మార్పులకు కృషి చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన మంత్రిత్వ శాఖలకు, అధికారులకు వీరిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ కార్యదర్శి ఎస్ హరినారాయణ మాట్లాడారు. ఈ సమావేశంలో ఇసి సభ్యులు ఎస్.పెదబాబు, పివిబి.కుమార్, ఎం.పురుషోత్తం పాల్గొన్నారు.

బాబుపై హత్యాయత్నం కేసు హాస్యాస్పదం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుపై హత్యాయత్నం కేసులు పెట్టడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, సిఎం వైఎస్.జగన్ బారి నుంచి రాష్ట్రాన్ని ఎలాగైనా కాపాడాలని ప్రజలను చైతన్య పరిచేందుకు చంద్రబాబు యాత్రలు చేస్తున్నారన్నారు. ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా పుంగనూరు వెళుతున్న చంద్రబాబుపై దాడికి దిగడమే కాక తిరిగి కేసులు పెట్టడాన్ని ఆయన తప్పు పట్టారు. సిఎం జగన్ జాతీయ ప్రాజెక్టుగా పోలవరాన్ని కూడా నిర్వీర్యం చేశారన్నారు.

క్లాప్స్ ఆధ్వర్యంలో కంటి వైద్య సేవలు

ప్రజాశక్తి - పెద్దాపురం

జి.రాగంపేటలో గురువారం క్లాప్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఎల్ జ్ఞానానందం వారి సమాధాన ప్రార్థనా మందిరంలో జరిగిన ఈ వైద్య శిబిరాన్ని ఆ గ్రామ సర్పంచ్ బుంగా శేఖర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు డాక్టర్ లంక పురుషోత్తమ దాస్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో సుమారు 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారన్నారు.12 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేయగా 9 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారన్నారు. ఈ కార్యక్రమంలో కె.రాజారావు, డాక్టర్ వైఆర్.మన్న, డాక్టర్ బిఎస్‌పి.రావు, శ్యాంసుందర్, బి.మోషే, సంజీవరావు కిరణ్, జేమ్స్, విమోచన రాజు తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో ప్రవేశానికి గడువు పెంపు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశానికి గడువును ఈ నెల 17వ తేదీ వరకు పొడిగించినట్లు విద్యాలయ ప్రిన్సిపల్ కె.రామ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నవోదయ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.

టిడిపి సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

టిడిపి అధికారంలోకి రాగానే చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం ద్వారా సంక్షేమానికి పెద్ద పీట వేస్తారని మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ అన్నారు. కొత్తపల్లి మండలం పొన్నాడ పంచాయతీ కోనపాపపేటలో మహాశక్తి, మన ఇంటికి మన వర్మ ఆత్మీయచందు కార్యక్రమంలో వర్మ పాల్గొన్నారు. అనంతరం టిడిపిలో చేరిన 150 మందిని వర్మ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి సత్యానంద రెడ్డి, కొర్ని రమణ, సూరాడ శ్రీను, బెనుగు సుబ్బారావు, బెనుగు తాతారావు, మారయ్య, కోరలయ్య, మాత మాధవి, ఎర్నిపల్లి సుజాత, బెనుగు శివాజీ, కొర్ని శ్రీను, శీలం రాజమణి, మారెడ సత్యనారాయణ పాల్గొన్నారు.

55,626 గృహాల్లో ఇంటింటా సర్వే పూర్తి

ప్రజాశక్తి - పెద్దాపురం

నియోజకవర్గ పరిధిలో ఉన్న ఓటర్ల జాబితాపై గత నెల 21న ప్రారంభించిన ఇంటింటి సర్వేలో ఇప్పటివరకు 55,626 ఇళ్ల సర్వే పూర్తయిందని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్డిఓ జె.సీతారామారావు అన్నారు. గురువారం ఇంటింటి సర్వేపై నియోజకవర్గ పరిధిలోని బిఎల్ఒలు, సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 21వ తేదీ లోగా ఇంటింటి సర్వే పూర్తి చేయాలన్నారు.

ఐలు 12వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ, పిఠాపురం

గుంటూరులో ఈనెల 12న జరగనున్న ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ 12వ మహాసభలను జయప్రదం చేయాలని పలువురు పిలుపు ఇచ్చారు. కాకినాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.నాగజ్యోతి, జిల్లా ట్రెజరర్ బహదూర్ షా వెంకటరెడ్డి టి.రామదేవి, కె.త్రైలత, శ్రీకృష్ణ బిందుశ్రీ పాల్గొన్నారు. పిఠాపురంలో ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్. భాస్కరాచార్యులు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌వి.రమణారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం.రాజారావు ఐలు పిఠాపురం యూనిట్ కార్యదర్శి కొంగు నూకరాజు, ఉపాధ్యక్షులు జిబివి సత్యనారాయణ, బి.ప్రేమ సునందరావు, శాస్త్రి, అప్పారావు కంద వెంకటరమణ బ్రహ్మాజీరావు, ఎం.సత్యవతి, వి.రమణమూర్తి పాల్గొన్నారు.

హుండీల ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

సత్యదేవునికి రూ.2.28 కోట్ల ఆదాయం

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామికి హుండీల ద్వారా రూ.2.28 కోట్ల ఆదాయం లభించింది. గురువారం కొండపైన దేవస్థానం ఇఒ ఎస్.ఆజాద్ సమక్షంలో అధికారులు 50 రోజుల్లో వచ్చిన వివిధ హుండీల ఆదాయాన్ని లెక్కించారు. ఈ లెక్కింపులో నగదు తో పాటుగా 181 గ్రాముల బంగారం 1.29 కేజీల వెండి వివిధ దేశాలకు చెందిన కరెన్సీ లభించినట్లు అకౌంట్స్ విభాగం పర్యవేక్షణాధికారి నాయుడు వెల్లడించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఎసి రమేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి నాయకుల ర్యాలీ

వైసిపి ప్రజాస్వామ్యానికి చేటు

ప్రజాశక్తి కాకినాడ రూరల్

సుపరిపాలనతో ప్రజల మనసు గెలవాలి గాని ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసే పాలన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. గురువారం కాకినాడ రూరల్ నియోజకవర్గం, కార్పొరేషన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో వస్తున్నా మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికి వెళుతూ ప్రజల యోగ క్షేమాలతో పాటు ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మట్ల ప్రకాష్ గౌడ్, సర్ప నాగ హరినాథ్, వీరపురపల్లి జయేంద్ర బాబు, కాళ్ల శ్రీను, పందారి జయకృష్ణ, మట్టా రాము, ఎలగా లోవరాజు పాల్గొన్నారు.

సింగరంపాలెంలో పొలంబడి

ప్రజాశక్తి-గండేపల్లి

సింగరంపాలెంలో గురువారం డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన రైతులకు ఆహారం గొలుసు మరియు పర్యావరణంలో ఒక జీవి మీద ఇంకొక జీవి ఆహారం కోసం ఆధారపడే చక్రాన్ని వివరించారు. పురుగుమందులు, కలుపు మందు పిచికారీ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు లేనియెడల సంభవించే దుష్పరిణామాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సింగరంపాలెం సర్పంచ్ గణపతిరాజు, వైస్ ప్రెసిడెంట్ రాంబాబు పాల్గొన్నారు.

ఎన్నికైన వారిని సత్కరిస్తున్న వివిధరులు



ఎపిఆర్ఎస్ఎ జిల్లా ప్రెసిడెంట్‌గా పితాని

ప్రజాశక్తి-పిఠాపురం

ఎపి రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఎపిఆర్ఎస్ఎ) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రెసిడెంట్‌గా ఐదోసారి పిఠాపురం తహశీల్దార్ పి.త్రినాధరావు ఎన్నికయ్యారు. జిల్లా సహాయ కారదర్శిగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా డిప్యూటీ తహశీల్దార్ ఎన్.సత్యనారాయణ ఎన్నికయ్యారు. వీరిని గురువారం తహశీల్దార్ కార్యాలయంలో పలువురు విఆర్ఒలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

యానాం వార్తలు

మంత్రి లక్ష్మీనారాయణతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్

మత్స్యకారులకు నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని మత్స్యకారులకు ఒఎన్‌జిసి సంస్థ ద్వారా అందించే రెండో విడత వేట నష్టపరిహారం తక్షణమే మత్స్యకారుల బ్యాంకు ఖాతాలో జమ చేయాలని ముఖ్యమంత్రి రంగసామి, మత్స్యశాఖ మంత్రి కె.లక్ష్మీనారాయణలను స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు అందాల్సిన వేట నష్టపరిహారం అందించడంలో జాప్యం జరుగుతున్నట్లు సంస్థ ప్రతినిధుల ద్వారా తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. మత్స్యకారులు ఖాతాలోనే జమ చేయాలని, తప్పు దోవ పట్టించే వారిపై చర్యలు తీసుకోవాలని పరిహారంలో ఒక్క రూపాయి కూడా మధ్యవర్తులకు గాని దళారుల చేతుల్లోకి వెళ్లకూడదన్నారు. కొంతమంది మత్స్యకారులు ఇతర పనులు చేసుకుంటున్నారని వారి పేర్లు జాబితా నుంచి తొలగించారనీ కూడా పరిగణలోకి తీసుకుని వేట నష్టపరిహారం అందరికీ అందేలా చూడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

బస్ షెల్టర్ కూల్చివేతపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

యానాం 216 జాతీయ రహదారిలో సర్వీస్ రోడ్డుకు ప్రధాన రహదారికి మధ్య గల డివైడర్ పై నిర్మించిన బస్ షెల్టర్‌ను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళిత రైట్స్ ప్రొటెక్షన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామికి గురువారం ఫిర్యాదు చేశారు. వారం రోజుల క్రితం రాత్రి సమయంలో కూల్చివేశారని పేర్కొన్నారు. దీనిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తిరిగి యథాస్థానంలో బస్ షెల్టర్‌ను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెల్లం శ్రీనివాసరావు, నిమ్మకాయల శ్రీనివాసరావు, సబ్బతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా నులిపురుగుల నివారణ దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ పరిపాలన అధికారి ఆర్ మునిస్వామి చిన్నారులకు నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నులిపురుగుల నివారణపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డిడి బి రవిశంకర్, ఎడి పలాస్ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధిక ధరలకు భోళా శంకర్ టికెట్లు

ప్రజాశక్తి - యానాం

ప్రముఖ నటుడు చిరంజీవి నటించిన భోళా శంకర్ సినిమా టికెట్లు బుకింగ్‌లో అమ్మకుండా బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముడంపై ఆదిమూలం శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశకు గురువారం ఫిర్యాదు చేశారు. యానాం శ్రీ వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్‌లో శుక్రవారం విడుదల కాబోతున్న ఈ సినిమాకు నేల టికెట్‌కు రూ.500, బాల్కనీకి రూ.600 చొప్పున వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. థియేటర్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. అన్నాయిపేట గ్రామపంచాయతీలో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ద్రాక్షారామ రోడ్డును అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. ఆయన వెంట ఎంపిపి అంబటి భవాని, జెడ్‌పిటిసి సభ్యుడు వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ దొరబాబు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐనవిల్లి : ఐనవిల్లి మండలం తొత్తరమూడి గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన తొత్తరమూడి-1 గ్రామ సచివాలయ భవనాన్ని పి గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు గురువారం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ జయ సావిత్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు సొసైటీ చైర్మన్ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

గడప..గడపకు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వేణు

సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉండాలంటే గర్భిణులు సమతుల ఆహారం తీసుకోవాలని సర్పంచ్ జొన్నాద శ్రీదుర్గ అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం గొల్లవిల్లిలోని 4 అంగన్ వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు వైఎస్ఆర్ పోషకాహార కిట్లను సర్పంచ్ శ్రీదుర్గ అందజేశారు. గర్భిణులకు రూ.850 విలువచేసే పది రకాల పోషకాలను ప్రభుత్వం అందిస్తుందని సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకుడు జొన్నాద చిన్ని, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.రమాదేవి, పంచాయతీ కార్యదర్శి పరమట సాయిబాబు, ఎఎన్ఎం రాధ, చైతన్య మహిళా పోలీస్ దివ్య, అంగన్ వాడీ టీచర్లు ఎస్.ధనలక్ష్మి, ఎల్.సిరి లక్ష్మి, ఎల్.అన్నపూర్ణ, ఐ.భారతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పోషణ కిట్లు అందజేస్తున్న సర్పంచ్

ఎన్నికలకు 72 మందితో టిడిపి కమిటీ

ప్రజాశక్తి-జగ్గంపేట

72 మందితో సమన్వయ కమిటీని సిద్ధం చేసి అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమైనట్లు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో అన్ని కులాలు, వర్గాలను ప్రాధాన్యత ఇస్తూ కమిటీని నియమించినట్టు చెప్పారు. 2024 ఎన్నికల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని నెహ్రూ వారికి సూచించారు 9 నెలల పాటు కష్టపడి పనిచేసే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయవలసిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉందని ఆయన అన్నారు. ప్రతిరోజు పార్టీకి కొంత సమయం కేటాయించాలని ఇప్పటికే నియోజకవర్గంలో మహిళా శక్తి ద్వారా మహిళలు ప్రతి గ్రామంలోనూ సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేసుకుంటూ ముందుకు వెళుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్ఎమ్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, వదరం చంటిబాబు, మంగరౌతు రామకృష్ణ, జంపన సీతారామచంద్ర వర్మ పాల్గొన్నారు.

జి.మామిడాడలో గడపగడపకూ..

ప్రజాశక్తి-పెదపూడి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. జి.మామిడాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎంఎల్ఎ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కుల, మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతా తులసి శ్రీనివాస్, జెడ్‌పిటిసి సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, సర్పంచి లంక మున్ని వైస్ ఎంపిపి ద్వారంపూడి, పద్మా వెంకట రెడ్డి, ఉప సర్పంచ్ మేడపాటి. తాతారెడ్డి, కేతా సత్యశిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను గౌరవించాలి

ప్రజాశక్తి-మండపేట

ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవించాలని ఎంఎల్‌సి వేగుళ్ల జోగేశ్వరరావు, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్థానిక పోస్టల్ ఉద్యోగులు ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులును వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలసి జాతీయ జెండాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగులు నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, కెవి.నారాయణ రావు, కొండపల్లి సూర్యనారాయణ, ఎండి షరీఫ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

మొక్కలే ప్రపంచానికి జీవనాధారమని అని ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని యనమదల సర్పంచ్ పివిబి.రమణ అన్నారు. యనమదల పంచాయతీ పరిధిలో గల అంబిక పల్లి అగ్రహారంలో గురువారం కిడ్స్ కాలేజీ విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం ఆయన ప్రారంభించారు. కాలేజీ ఆవరణలోను గ్రామ సరిహద్దుల్లోనూ విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు రామకృష్ణ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

కొండెవరం సర్పంచ్ చెక్ పవర్ రద్దు

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

యు.కొత్తపల్లి మండలం కొండెవరం పంచాయతీ సర్పంచ్ వేమగిరి చెల్లయమ్మ చెక్ పవర్‌ను రద్దు చేస్తున్నట్లు, జిల్లా పంచాయతీ అధికారి ఆర్.విక్టర్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీకి సంబంధించిన నిధులు దుర్వినియోగమైనట్లు అధికారులు గుర్తించారు. ఇటీవల పంచాయతీ నిధులు దుర్వినియోగమైనట్లు గ్రామస్తులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో డిఎల్‌పిఒ పంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. అనంతరం పంచాయతీ సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేస్తున్నట్టు తెలిపారు.

నేరాల కట్టడిపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రాజుపూడిలో జగ్గంపేట ఎస్ఐ సిహెచ్.విద్యాసాగర్ ఆధ్వర్యంలో గురువారం ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విద్యాసాగర్ మాట్లాడుతూ రాత్రి సమయంలో అదుబయటి లేదా ఆరుబయట నిద్రించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తెలియని వ్యక్తులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వివాహాది శుభకార్యాలకు, వ్యక్తిగత పనుల నిమిత్తం ఇల్లు విడిచి కుటుంబ సమేతంగా వెళ్లేవారు ముందుగా జగ్గంపేట పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. గంజాయి, సారా అమ్మకాలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజుపూడి సర్పంచ్ భూసాల విష్ణు, ఎంపిటిసి నాని, దేవర రాజు, కర్నాటి బుల్లబ్బాయి, వీరబాబు, చందక బాబూరావు పాల్గొన్నారు.

ఇరుసుమండలో 'పొలంబడి'

ప్రజాశక్తి-అంబాజీపేట

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇరుసుమండలో గురువారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఎడిఎ రామ్మోహన్ రావు మాట్లాడుతూ రైతులకు ఖరీఫ్ విస్తారం జల దళం ద్వారా తెలిసిన సమాచారాన్ని ఇరుగుపొరుగు రైతులకు తెలియపరచి మార్పు తీసుకురావాలని అన్నారు. ఈ నెల 21నుంచి పొలంబడి ద్వారా పరిసరాల విశ్లేషణ ద్వారా పురుగు మందుల అవసరం మేరకే వాడాలని సూచించారు. పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఒ సిహెచ్.విజయకుమార్, ఎఇఒ దుర్గారావు, విఎఎలు, సొసైటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

NAME CHANGE

I, DATLA SRI SUBRAHMANYA VENKATA PERUMALLA RAJU (Old Name) S/o. (Late) Ananda Bhaskara Raju, D.No. 1-10/1, Shanthamoola, Tallarevu, Pataivala, Kakinada District, A.P. State have changing my name form DATLA SRI SUBRAHMANYA VENKATA PERUMALLA RAJU (Old Name) to DATLA SUBRAHMANYA VENKATA PERUMALLA RAJU (New Name). Hence Forth Iam being called as DATLA SUBRAHMANYA VENKATA PERUMALLA RAJU for all purpose.

డాక్యుమెంటు పడిపోయినది

కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, గొల్లలమామిడాడ గ్రామ కాపురస్తులు సాదే జార్జిబాబు గారి ఇంటి తాలూకు లింకు డాక్యుమెంటు నెం. 23/1998 గల డాక్యుమెంటు ది. 20-07-2023వ తేదీన రామచంద్రపురం మెయిన్‌రోడ్డులో జిరాక్స్ తీయించుకొని వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. కావున సదరు నా తాలూకు ఇంటి లింకు డాక్యుమెంటు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రసుకు తెలియజేయ కోరుచున్నాను.

అడ్రస్: సాదే జార్జిబాబు
గొల్లలమామిడాడ
సెల్: 8179725885

ముమ్మిడివరం నగర పంచాయితీ

ఆర్.ఓ.సి.నెం. 646/2021-ఇ1 తేది.10-08-2023

ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు

ముమ్మిడివరం నగర పంచాయితీ, ఇంజనీరింగు విభాగమునకు సంబంధించి 15వ ఆర్థిక సంఘం 2020-21 & 2021-22 సం॥ల నిధులతో 4 అభివృద్ధి పనులకు రూ.35.55 లక్షలు, జిజెఎంఎ ప్రత్యేక నిధులతో 4 అభివృద్ధి పనులకు రూ.13.50 లక్షలు మరియు ఓఎన్‌జిసి నిధులతో ఒక పనికి రూ.2.84 లక్షల మొత్తం రూ.51.89 లక్షల అంచనాలతో 9 పనులకు 2వ పిలుపు & 4వ పిలుపుగా ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలువబడినవి.

బిడ్ డాక్యుమెంట్ ప్రారంభ తేదీ	: 10-08-2023 సాయంత్రం గం॥05:00ల నుండి
బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ఆఖరు తేదీ	: 21-08-2023 సాయంత్రం గం॥04:00ల వరకు
బిడ్ డాక్యుమెంట్ తీసుకొనుటకు ఆఖరు తేది	: 21-08-2023 సాయంత్రం గం॥05:00ల వరకు

మిగిలిన వివరములు కొరకు కార్యాలయ పని వేళలలో ఇంజనీరింగు విభాగమును సంప్రదించగలరు.

సం/- కమిషనరు
ముమ్మిడివరం నగర పంచాయితీ

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
O.S.259/2022

Between:
M/s. Sanatana Kitchen LLP ...Plaintiff

And:
Ungarala Swamy ...Defendant

SUMMONS

To, **The Defendant:**
Ungarala Swamy,
Kamath Arcade,
Srinagar, Main Road,
Mandapeta,
Konaseema District-533308.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you and the matter stands posted to **21-08-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **21-08-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
VIVEK GUPTA
BHANU SABITHA,
Advocates, Visakhapatnam,
Cell: 7337547589

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం. 149/2020

పిటీషన్:
ఎలుగుబంటి అదితిలక్ష్మి ...వాది
మరియు
ఆకుల చిన పోలయ్య వగైరా ...ప్రతివాదులు

టు: 5వ ప్రతివాది: కేశవదుర్తి సత్యవతి, భర్త: నాగేశ్వరరావు, ఇం.నెం. 30-1-1/2, తోటవారి వీధి, రామచంద్రపురం.

పైదాఖలు దాఖలు అస్తి పంపకం నిమిత్తం వాది దాఖలు చేసిన సై నంబరు దావాలో 5వ ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారా సమను పంపినాను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తం ది.16-08-2023వ తేదీన వాయిదా అయిన ఉన్నది. మీరు సైనా ఆక్షేపణలు ఉన్న ఎడల సదరు తేదీన ఉదయం గం॥10:30 నిలకు పై కోర్టు వారి ఎడుట హాజరు అయ్యి తెలుపుకోవలెను. లేని ఎడల మీ హాజరు ఏకపక్షంగా తీర్పు అగును.

చిన్నం సాయిబాబారెడ్డి
అడ్వకేట్, శాంతి నగర్, కాకినాడ.
9-8-23. సెల్: 94401 78894